GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
గురువారం 18-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# పల్లెపోరు ప్రశాంతం

## మూడోవిడతలో యాదాద్రి జిల్లాలో 92.56 శాతం పోలింగ్

- ఆరు మండలాల్లో 90 శాతానికి పైగా పోలింగ్
- అత్యధికంగా చౌటుప్పల్‌లో 94.25 శాతం
- ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించామన్న కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లాలో మూడో విడత పోలింగ్ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఎలాం టి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలింగ్ కొనసాగింది. ఈ మేరకు అధికార యం త్రాంగం ఏర్పాట్లు చేసింది. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు క్యూలో నిల్చున్న వారికి ఓటేసేందుకు అవకాశం కల్పించారు. జిల్లాలోని ఆరు మండలాల్లో 114 సర్పంచ్ పదవులు, 993 వార్డు పదవులకు ఎన్నికలు నిర్వహించారు.

2లో





## అత్తాపూర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కొత్త షోరూమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



2లో

# గ్రామ శాఖ చిన్న కార్యకర్త నుంచి గ్రామ సర్పంచిగా..

**లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ చరిత్రలో ఇది ఒక కీలక మైలురాయి**

**ఇది నా ఒక్కడి గెలుపు కాదు మనందరి గెలుపు**

**నూతన సర్పంచ్ ఎలికట్టి భరత్**



**క్రైమ్ మిర్రర్, వేములపల్లి ప్రతినిధి:** లక్ష్మీదేవి గూడెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన విషయం అందరికీ తెలిసిందే. గ్రామ శాఖ స్థాయి మామూలు కార్యకర్తగా రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించిన ఎలికట్టి భరత్ సర్పంచ్‌గా ఘన విజయం సాధించడమే కాకుండా, గ్రామంలోని మొత్తం ఆరు వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంతో గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రతి కార్యకర్తను సమన్వయంతో ముందుకు నడిపించిన నాయకత్వమే ఈ విజయం వెనుక ప్రధాన కారణంగా గ్రామ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, హామీలకంటే పనికి ప్రాధాన్యతనిచ్చిన ఎలికట్టి భరత్ విధానం ప్రజలలో అతనిపై అపారమైన నమ్మకాన్ని పెంచిందినీ రాజకీయ విశ్లేషకులు

మిగతా 2లో

# అత్తాపూర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కొత్త షోరూమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని అత్తాపూర్ పిల్లర్ నంబర్ 139 వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అంతర్జాతీయ స్థాయి ఆభరణాల సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్‌ను రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం, ముఖ్యంగా అత్తాపూర్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఇక్కడ ప్రముఖ అంతర్జాతీయ సంస్థలు తమ శాఖలను ప్రారంభించడం హర్షణీయమని అన్నారు. మలబార్ గోల్డ్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ ఇక్కడ రావడం వల్ల స్థానిక ప్రజలకు అత్యుత్తమ డిజైన్లు, నాణ్యమైన ఆభరణాలు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి పెద్ద షోరూమ్‌ల ఏర్పాటు వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. షోరూమ్ యాజమాన్యానికి, సిబ్బందికి ఎమ్మెల్యే తన అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖ వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు

# బండ్లగూడ జాగీరు సర్కిల్‌లో మరిన్ని డివిజన్‌లను పెంచాలి

గండిపేట(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగిర్ సర్కిల్ లో మరిన్ని డివిజన్లు పెంచాలని డివిజన్లు పారదర్శకత లేదని డిప్యూటీ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ను జిహెచ్ఎంసి లో విలీనం చేసి బండ్లగూడ జాగిర్ సర్కిల్ ని మూడు డివిజన్లు గా విభజించడం లో పారదర్శకత లోపించిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్ తో కలిసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావు కోళ్ల నాగరాజు మీడియాతో మాట్లాడుతూ.. జిహెచ్ఎంసి లో విలీనం తర్వాత వార్డుల డి లిమిటేషన్లో మొత్తం 300 డివిజన్లు సరైన ప్రక్రియలో డివిజన్ల విభజన జరగలేదని వివిధ పార్టీల నాయకులతో గానీ ప్రజలతో గానీ చర్చించకుండా అశాస్త్రీయంగా డివిజన్లు జరిపారని రావు కోళ్ల నాగరాజు అన్నారు.సరైన పద్ధతి అవలంబించకుండా ప్రభుత్వాని కి అనుగుణంగా వారికి తోచిన విధంగా డివిజన్లు ఏర్పాటు చేయడం సరైనది కాదని రావుల కోళ్ల నాగరాజు అన్నారు.ఒక డివిజన్లో 15000 మరో డివిజన్లో 20000 మరొక డివిజన్లో 25000 మరొక డివిజన్లో 50000 మరో డివిజన్లో 80,000 ఈ విధంగా డివిజన్లు ఏర్పాటు చేయడం ఏమిటి అని ఇది ప్రజలని అవమానించడమేనని రావుల కోళ్ల నాగరాజు అన్నారు, బండ్లగూడ జాగర్ లో దాదాపు లక్ష ఓటర్లు ఉన్నారని ఆరు డివిజన్లు ఏర్పాటు చేయాలని మా పార్టీ తరపున కోరుతున్నామని రావుల కోళ్ల నాగరాజు అన్నారు. మూడు డివిజన్లు కూడా సరైన పద్ధతి పాటించకుండా అశాస్త్రీయంగా డివిజన్లు ఏర్పాటు చేశారని మరోసారి పునర్ సమీక్షించి డివిజన్లను సరైన పద్ధతిలో జనాభా నిష్పత్తి ప్రకారం సమానంగా డివిజన్లు ఏర్పాటు చేయాలని, బండ్లగూడ జాగిర్ సర్కిల్ ని ఆరు డివిజన్లుగా ఏర్పాటు చేయాలని రావులకోళ్ల నాగరాజు అన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాని రవికుమార్,కోశాధికారి శాంతి కుమార్,అధ్యక్షులు శాముల్,పార్టీ సీనియర్ నాయకులు రాజకుమార్,గోవర్ధన్ రెడ్డి, మాధవి, దేవి, జ్యోతి,సుగుణ తదితరులు పాల్గొన్నారు.




# పల్లెపోరు ప్రశాంతం

**నల్లగొండ, క్రైమ్ మిర్రర్:** ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం 9 గంటల వరకు 26.62 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. ఆ తర్వాత పోలింగ్ శాతం పుంజుకుంది. 11గంటల వరకు 56.59 శాతం, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 85.94 శాతం, అనంతరం 92.56 శాతం నమోదైం ది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

**ఆరు మండలాల్లో 90 శాతం పైనే పోలింగ్..**

యాదాద్రి జిల్లాలో మూడో విడతలో 92.56 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం1,59,289 మంది ఓటర్లు ఉండగా, 1,47,432 ఓట్లు పోలయ్యా యి. 92.79 శాతంగా ఉన్న 73,640 మంది పురుషు లు, 92.33 శాతంగా ఉన్న 73,792 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు నిర్వహించిన ఆరు మండలాల్లోనూ 90 శాతానికి పైగా రికార్డు స్థాయిలో ఓటింగ్ శాతం నమోదైంది. అత్యధికంగా చౌటుప్పల్ మండలంలో 94.25 శాతం మంది ఓటేశారు. ఆ తర్వాత గుండాలలో 92.83, సంస్థాన్ నారాయణపురంలో 92.44 శాతం, మోటకొండూరులో 92.28, అడ్డగూడూరులో 91.29 శాతం, మోత్కూరులో 90.11 శాతం మంది ఓటేశారు. మధ్యాహ్నం 2గంటల తర్వాత కౌంటింగ్ ప్రారంభించారు. తొలుత పోస్టల్ ఓట్లను లెక్కించారు. అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను తెరిచారు. వార్డులు, సర్పంచ్ ఫలితాల్లో కాం గ్రెస్, బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు హోరాహోరీగా పోటీపడ్డారు. ఓట్ల లెక్కింపు ఆద్యం తం ఉత్కంఠగా కొనసాగింది. 2019 పంచాయతీ ఎన్నికల్లో మూడో విడతతో పోలిస్తే ఈసారి స్వల్పంగా పోలింగ్ శాతం తగ్గింది. పోయినసారి 94.06శాతం ఓట్లు పోలయ్యాయి.




# వన్ నేషన్.. వన్ సబ్స్క్రిప్షన్.. పై విశ్వవిద్యాలయ అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులకు అవగాహన వెబినార్

**విశ్వవిద్యాలయ నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వాహణ**

గండిపేట(క్రైం మిర్రర్): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ ఫ్యాకల్టీ, సైంటిస్టులు, విద్యార్థుల కొరకు వన్నేషన్ వన్ సబ్స్క్రిప్షన్, రిసోర్స్ డిస్కవరీ టూల్స్ పై బుధవారం అవగాహన వెబినార్ నిర్వహించారు. అంతర్జాలంలో సమాచార వనరులను గుర్తించటం, తక్కువ సమయంలో వాటిని ఎలా పొందాలో, సోషల్ మీడియాలో జరుగుతున్న సమాచార విప్లవం గురించి యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ జే.వివేకవర్ధన్ వివిధ రిసోర్స్ డిస్కవరీ టూల్స్ పైన అవగాహన కల్పించటం జరిగింది. అసిస్టెంట్ ప్రొఫెసర్, లైబ్రరీ సైన్స్, డాక్టర్ ఎన్. పి. రవికుమార్, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన్ నేషన్ వన్ సబ్స్క్రిప్షన్ (ఓఎన్ఓఎస్)లో భాగంగా దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు, ఉన్నత విద్య కళాశాలలకు ఆన్లైన్లో ఫుల్ టెక్స్ట్ జర్నల్స్, వాటిని పొందే ప్రక్రియ, మరియు ప్రతిష్ఠాత్మక స్కోపస్ జర్నలో పరిశోధన పత్రాలు ప్రచురించడానికి ఓఎన్ఓఎస్ ద్వారా ఏపీసీ రూపంలో అందిస్తున్న సహకారాన్ని ఈ సందర్భంగా వివరించారు. ఈ ఆన్లైన్ అవగాహన కార్యక్రమంలో వివిధ కళాశాలల అసోసియేట్ డీన్లు, వివిధ విభాగాధిపతులు, ఫ్యాకల్టీ మెంబర్లు, సైంటిస్టులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామశాఖ చిన్న కార్యకర్త నుంచి గ్రామ సర్పంచిగా..

చెబుతున్నారు.ఈ విజయం కేవలం ఒక వ్యక్తిగత గెలుపు మాత్రమే కాకుండా, గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టానికి, ప్రజల విశ్వాసానికి వచ్చిన ఫలితమని పార్టీ నాయకులు పేర్కొన్నారు. లక్ష్మీదేవి గూడెం గ్రామపంచాయతీ చరిత్రలో ఇది ఒక కీలక మైలురాయిగా నిలిచిందని వారు అభిప్రాయపడ్డారు.విజయం అనంతరం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలికట్టి భరత్ మాట్లాడుతూ, "ఈ విజయం నా ఒక్కడి విజయం కాదు. గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకానికి ప్రతిఫలంగా, లక్ష్మీదేవి గూడెం గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తాను" అని తెలిపారు.

# విద్యార్థులకురావలసిన 8,500 కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి పల్లగొర్ల మోదీరాందేవ్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రము లో విద్యార్థులకు రావాల్సిన 8500 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని వలిగొండ హై స్కూల్ నుండి చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎం పి ఆర్ కృష్ణన్న,బి సి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ర్యాగ అరుణ్ ఆదేశం అనుసారం,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్,ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణ,డీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్,బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్ల మనీల్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు, స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదువుకునే ప్రతి విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్లకు సొంతభవనాలు నిర్మించాలి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి విద్యార్థులకు ఇస్తా అన్న ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు లేవు గాని ఫోర్త్ సిటీకి మూసి ప్రాజెక్టులకు లక్షల కోట్లు ఎక్కడివి ప్రభుత్వం దగ్గర మెస్సి ఫుట్బాల్ మిస్ వరల్డ్ కు కోట్ల రూపాయలు ఉంటాయి గాని విద్యార్థులకు ఇస్తానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవా,100 రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి మారలేదు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ఈ ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు



సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిరుద్యోగులను నిలువున ముంచుతుంది,టి ఎస్ నుండి టి జి కి పేర్లు మార్పుకు2700 కోట్లు ఖర్చుపెట్టిన ఈ గొప్ప ప్రభుత్వానికి స్కైవర్లకు ఫ్లైఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది ప్రభుత్వం సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఎదగకుండా కుట్ర చేస్తున్నారు, ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి లేనియెడల పెద్ద ఎత్తున.ఎం పి ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జిలకల కృష్ణ,డీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్,ఎడ్ల మహాలింగం యాదవ్,చల్ల మనీల్,బోళ్ల ఐలయ్య,ఉదయ్, మచ్చేందర్,చింటూ మచ్చేస్,శ్రీలత,శ్రీలక్ష్మి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్ సర్పంచ్ ను సన్మానించిన ఇమ్రాన్ బాబా



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్):** కడ్తాల్ గ్రామానికి స్థానిక ఎన్నికల్లో సర్పంచిగా ఎన్నికైన రాయికంటి బిక్షపతి ని బుధవారం కల్వకుర్తి అసంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మొహ్మద్ ఇమ్రాన్ బాబా, మహేష్, శ్రీను ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## లింగరాజుపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యం



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన బొడిగె లింగస్వామి గౌడ్ నా గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని పదవి కోసం కాదని గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పంతో ముందుకు వచ్చానని అన్నారు గ్రామ ప్రజలు నాకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు గ్రామానికి నిస్వార్థంగా సేవ చేస్తానని తెలియజేశారు.

## హుండీ ఆదాయం లెక్కింపు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిల్లెల్ల గూడలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి హుండీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని బుధవారం లెక్కించినట్లు ఈఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. నాలుగు నెలల పది రోజులకు గాను 2,63,630 రూపాయల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ మరియు చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైంచర్, మాజీ కార్పొరేటర్ బొక్క రాజేందర్రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ గౌడ్, అర్చకులు రామాచార్యులు రాఘవాచార్యులు, మాజీ ధర్మకర్తలు పోరెడ్డి జంగారెడ్డి, చింతపట్ల జ్ఞానేశ్వర చారి, బొమ్మరబోయిన యాదగిరి ముదిరాజ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న ట్రాన్స్ జెండర్లు

**అసలైన మార్పుకు నాంది అంటున్న విశ్లేషకులు**



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మూడవ దశ గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ మహాదేవపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో జోరుగా సాగింది. ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలోనే.. ట్రాన్స్ జెండర్లు కూడా పెద్ద పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవటం విశేషం. దీంతో.. సమాజంలో అసలైన మార్పు మొదలైందని విశ్లేషకులు చెప్తున్నారు. అశలు తమకు ఉనికే కష్టమనుకున్న పరిస్థితుల నుంచి పౌరులుగా తమ సామాజిక బాధ్యతగా ఓటు వేసి నాయకులను ఎన్నుకునే స్థాయికి చేరుకోవటమే సమాజంలో వచ్చిన అసలైన మార్పుగా అభివర్ణిస్తున్నారు. అందుకు ఈ ఫొటోలే సాక్ష్యం.

## కల్లాపురం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలిచిన భూక్య సత్యమ్మ బాసు గారి ని కలిసిన గ్రానెట్ అండ్ మార్కార్స్ అధ్యక్షుడు నునావత్ కిషన్



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్. అధ్యక్షులు నునావత్ కిషన్. ఖమ్మంలో న్యాచురల్ గ్రానైట్ అండ్ మార్బుల్ స్థాపించి ఉన్నారు. అయినా మహబూబాద్ జిల్లా గూడూరు మండలం కొల్లాపురం గ్రామపంచాయతీ. ఉన్న ఊరును మరవకుండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలిచిన భూక్యా సత్యమ్మ బాసు గారికి. సన్మానాలతో సత్కరించి ఉన్న ఊరును మీ ఆధ్వర్యంలో చాలా గొప్పగా పనిచేయాలని. మరియు అందరిని కలుపుకొని ఉండాలని. ఏ పార్టీ వారైనా అందరూ మనవారే అని భావించాలని. భూక్యా బాసు గారు చాలా కష్టపడి ఎదిగినవారు. అందరి బాగోగులు తెలిసినవారు. ఎవరికి కష్టమొచ్చినా నేనున్నానని భరోసా ఉన్న మనిషికి మీ అందరి ఆదరణతో ఈరోజు మంచి మెజార్టీతో గెలిపించినందుకు. గ్రామపంచాయతీ ప్రజలందరికీ మంచి చేయాలని. ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు. కిషన్ గారు కోరినారు. ధారా ప్రేమ్ కుమార్ గుర్రం శ్రీనివాసరావు షేక్ ఇమామ్ గారు కారం లక్ష్మయ్య గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మూసి ఒడ్డు సింగారం గ్రామ సర్పంచ్ గా భూపాల్ రెడ్డి

- గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు ,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు
- మంత్రి ఉత్తమ్ సహకారంతో సింగారం గ్రామాన్ని అభివృద్ధి చేస్తా...



**క్రైమ్ మిర్రర్, పాలకీడు:** పాలకీడు మండలంలోని మూసి ఒడ్డు సింగారం గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గుత్తికొండ భూపాల్ రెడ్డి 358 ఓట్ల మెజారిటీతో విజయాన్ని సాదించారు. ఈ సందర్భంగా తన గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్దే నా ప్రధాన లక్ష్యమని గ్రామానికి సేవ చేయడానికి ముందుకు వచ్చానని పదవి కోసం కాదనీ గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించినందుకు గ్రామానికి నిస్వార్థంగా సేవ చేస్తానని,గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానని అంతేకాకుండా స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామంలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు.తనపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని, నిలబెట్టుకుంటానని, ప్రభుత్వం నుండి అందే ఫలాలను సక్రమంగా ప్రజలకు అందేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# గ్రామాల స్వయం సమృద్ధికి నూతన సర్పంచులు కృషి చేయాలి : కప్పాటి పాండురంగారెడ్డి

**బాలాపూర్ క్రైమ్ మిర్రర్):** తెలంగాణ మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం పరిధిలోని తమ సొంత గ్రామం బాచుపల్లిలో తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వోటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్ లు, మరుయు వార్డ్ సభ్యులు పదవిని అలంకార ప్రాయంగా భావించకుండా ప్రజాసేవే పరమావధిగా సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా, సమగ్ర గ్రామీణ అభివృద్ధిపై పంచాయతి పాలక వర్గం దృష్టి పెట్టి స్వయం సమృద్ధికి కృషి చేయాలని అలాగే నేటి సమాజంలో యువత ఆలోచనలు బాగా కలుషితమయ్యాయని, వాటి నుంచి బయటపడడానికి ఆధ్యాత్మిక శిక్షణ, అత్యవసరమని వాటి కోసం కృషిచేయాలని సమృద్ధి గ్రామంగా మారాలంటే ఆర్థిక, సామాజిక, రాజకీయ స్వాతంత్ర్యం సాధించడమే ప్రధాన లక్ష్యంగా. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కొరకు పాటుపడాలని గ్రామ అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ గ్రామ సమగ్ర అభివృద్ధి సాధించాలని సూచించారు.



# పెన్షనర్ల హక్కులను రక్షించుకుందాం.

- పెన్షనర్ల దినోత్సవ సభలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏం సుబ్బయ్య తాళ్లూరి వేణు-పిలుపు



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్) 17 డిసెంబర్:** జాతీయ పెన్షనర్స్ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని నాలుగు శాఖల ఆధ్వర్యంలో రోటరీ నగర్ లోని రాజరాజేశ్వరి దేవాలయ ఫంక్షన్ హాల్ లో పెన్షనర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. రోటరీ దగ్గరికి యూనిట్ అధ్యక్షులు పి బసవరావు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య తాళ్లూరి వేణు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల హక్కులను హరిస్తూ వారిని అనేక రకాల ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పెన్షనర్స్ డేకు మూలపురుషుడైన డిఎస్ నకార సాధించిపెట్టిన పెన్షన్ హక్కును రాను రాను లేకుండా చేస్తున్నారని. నకారా జరిపిన న్యాయ పోరాటాన్ని చేయవలసిన పరిస్థితి నేడు వచ్చిందని తెలిపారు.పెన్షన్ హక్కును కాపాడాలని 2025లో పార్లమెంటు ఆమోదించిన ఫైనాన్స్ బిల్లును రద్దుచేసి పెన్షనర్ల ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీయవొద్దని ఖమ్మం జిల్లా కలెక్టర్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ఆర్థిక శాఖ మాత్యులు నిర్మలా సీతారామన్ . మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు పెన్షనర్ల సమస్యలతో కూడిన వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ ద్వారా నేడు పంపించడం జరిగింది. పెన్షనర్స్ డే ను ఆనందంగా జరుపుకోవాలని పెన్షనర్లు నేడు ఆందోళనలతో వినతి పత్రాలను పంపించడం జరిగింది. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల హక్కుల రక్షణ చర్యలను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సీనియర్ పెన్షనర్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆర్ వెంకట్ నారాయణ ఎస్ పూర్ణచంద్రరావు సాంబశివరావు దుర్గాదేవి జనార్ధన్ జానయ్య కాజా మొయినుద్దీన్ తో పాటు నగర శాఖల బాధ్యులు బసవరావు వెంకటేశ్వరరావు ఆదినారాయణ నాగేశ్వరరావు సిహెచ్ బాబు దొడ్డ రమేష్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. సీనియర్ పెన్షనర్స్ వీరాచారి హాజీ పాషా షరాబంది సుదర్శన్ సీతారాం రెడ్డి పంచాక్షరి తదితరులను సన్మానించారు.

# డ్రోన్ ద్వారా తక్కువ ఖర్చుతో లాభదాయక వరి సాగు

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 17:** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డ్రోన్ ద్వారా విత్తనాలు మందులు పిచికారి చేయడంతో లాభదాయకమైన వరి సాగు చేయవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలం సోంపల్లి గ్రామంలో డ్రోన్ సాంకేతికత ద్వారా నేరుగా వరి విత్తనాలు వెదజల్లే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డ్రోన్ ద్వారా వరి విత్తనాల వెదజల్లే ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటే తక్కువ ఖర్చుతో లాభదాయకంగా వరి సాగు చేయవచ్చని తెలిపారు. డ్రోన్ ద్వారా వరి విత్తనాలను నేరుగా వెదజల్లడం, అలాగే గడ్డి మందులు మరియు పురుగుమందులను పిచికారీ చేయడం ద్వారా కూలీ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. అదేవిధంగా సమయం ఆదా కావడంతో పాటు పంట స్థాపన సమానంగా జరిగి మంచి దిగుబడులు సాధించవచ్చని ఆయన అన్నారు. రైతులు ఈ విధమైన ఆధునిక పద్ధతులను స్వీకరించి వ్యవసాయంలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ టి. భరత్ మాట్లాడుతూ, డ్రోన్ ద్వారా వరి విత్తనాలు వెదజల్లే విధానంలో సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే తక్కువ విత్తనాలు సరిపోతాయని, దీంతో విత్తన వ్యయం తగ్గుతుందని వివరించారు. ఈ విధానం ద్వారా సాగు ఖర్చులు కూడా గణనీయంగా తగ్గడంతో పాటు రైతులకు అధిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు డ్రోన్ ద్వారా వరి విత్తనాలు వెదజల్లే ప్రత్యక్ష ప్రదర్శనను వీక్షించి, ఈ ఆధునిక సాంకేతికత ప్రయోజనాలపై అవగాహన పొందారు. కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ డ్రోన్ వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమం రైతుల్లో ఆధునిక సాంకేతికతపై నమ్మకాన్ని పెంచి, తక్కువ ఖర్చుతో లాభదాయకమైన వరి సాగుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. శరత్ చంద్ర, ఉద్యాన శాస్త్రవేత్త బి. శివ, ఏడిఏ తాతారావు, శంకర్, సోంపల్లి గ్రామానికి చెందిన అధికారులు, సిబ్బంది మరియు సుమారు 80 మంది అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# మందమర్రి ఏరియాను సందర్శించిన కార్పొరేట్ చీఫ్ సెక్యూరిటీ



**మందమర్రి టౌన్ డిసెంబర్ 17 క్రైమ్ మిర్రర్:** సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కార్పొరేట్ పి బాలరాజు మొదటిసారి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం మందమర్రి ఏరియాను ఎస్ అండ్ పిసి కార్యాలయాన్ని సందర్శించారని తెలిపారు.వారిని జీఎం ఎస్ రాధాకృష్ణ జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఘనంగా స్వాగతం పలికి శాలువా కప్పి పూల మొక్కను అందజేశారు. అనంతరం జీఎం మందమర్రి లోని సెక్యూరిటీ విభాగంలోని స్థితిగతుల గురించి వివరించగా వారు సానుకూలంగా స్పందించి సెక్యూరిటీ విభాగం వారికి సలహాలు సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం లలితేంద్రప్రసాద్, డీజీఎం పర్సనల్ అశోక్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ రవి సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మందమర్రి ఏరియాను సందర్శించిన కార్పోరేట్ చీఫ్ సెక్యూరిటీ

**మందమర్రి టౌన్ డిసెంబర్ 17 క్రైమ్ మిర్రర్:** సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కార్పొరేట్ పి బాలరాజు మొదటిసారి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం మందమర్రి ఏరియాను ఎస్ అండ్ పిసి కార్యాలయాన్ని సందర్శించారని తెలిపారు. వారిని జీఎం ఎన్ రాధాకృష్ణ జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఘనంగా స్వాగతం పలికి శాలువా కప్పి పూల మొక్కను అందజేశారు. అనంతరం జీఎం మందమర్రి లోని సెక్యూరిటీ విభాగంలోని స్థితిగతుల గురించి వివరించగా వారు సానుకూలంగా స్పందించి సెక్యూరిటీ విభాగం వారికి సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం లలితేంద్రప్రసాద్, డీజీఎం పర్సనల్ అశోక్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ రవి సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ పిల్లల సందీప్, వార్డ్ మెంబర్లకు, ప్రత్యేకంగా కృతజ్ఞతలు

- ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా
- ఆమనగల్లు ఉపసర్పంచ్ మెరుగు షాలీమ్ రాజు

**క్రైమ్ మిర్రర్, వేములపల్లి ప్రతినిధి:-** నా గెలుపు కు ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని... వారి అడుగుజాడల్లో పనిచేస్తానని ఆమనగల్లు ఉపసర్పంచ్ మెరుగు షాలిము రాజు అన్నారు. బుధవారం మండల ప్రతినిధులతో మాట్లాడారు. ఆమనగల్లు గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ పదవికి సహకరించిన సర్పంచ్ పిల్లల సందీప్ ,వార్డ్ మెంబర్లకు, పార్టీ సీనియర్ నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ కార్యక్రమాల బలంతో నా గెలుపు సుసాధ్యమైందని అభిప్రాయపడ్డారు. 9 వార్డ్ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తానని తెలిపారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రజల సంక్షేమమే నా లక్ష్యం అని తెలిపారు. అదేవిధంగా తన గెలుపు కోసం కష్టపడిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మెరుగు అరుణ్ కుమార్ మాట్లాడుతూ మా తమ్ముడు శాలెం రాజు ఉప సర్పంచ్ పదవికి సహకరించిన పిల్లల సందీప్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఆయన వెంట మెరుగు వెంకన్న,యాపేత్, కుమార్,నరేష్ తదితరులు ఉన్నారు.



# స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి 'గుజ్జుల లావణ్య శంకర్' ఘన విజయం

- యువ నాయకత్వానికి పట్టం కట్టిన ఓటర్లు
- కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిపై 95 ఓట్ల తేడాతో ఘన విజయం
- మండలంలోనే ఏకైక స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గుజ్జుల లావణ్య శంకర్

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండలంలోని అంబట్ పల్లి గ్రామంలో స్వతంత్ర సర్పంచి అభ్యర్థి గుజ్జుల లావణ్య శంకర్ ఘన విజయం సాధించారు. ప్రధాన పార్టీల మద్దతుతో బరిలో నిలిచిన అభ్యర్థులకు దీటుగా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచి 701 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. ఈ విజయాన్ని గ్రామస్తులు సెన్సేషన్‌గా భావిస్తున్నారు. స్థానిక స్థాయిలో ప్రజలకు చేరువై పనిచేయడం, గ్రామ అభివృద్ధి అంశాలపై స్పష్టమైన హామీలు ఇవ్వడం, కుటుంబ సభ్యుల సానుకూల పాత్ర, గ్రామస్థుల విశ్వాసం కలిసి వచ్చి గుజ్జుల లావణ్య శంకర్ విజయం సాధించినట్లు అభిమాన వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రామ ప్రజలు కూడా అభివృద్ధి పనులు చేపట్టే నాయకత్వం అవసరం ఉన్నందున గుజ్జుల లావణ్య - శంకర్ కు మద్దతు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ అపూర్వ విజయం యువ నాయకత్వానికి కొత్త ఉత్సాహాన్ని నింపనుంది. గుజ్జుల లావణ్య శంకర్ విజయంతో గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించినందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా ముందుండి పరిష్కరిస్తానని, గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని హామీ ఇచ్చారు.






## ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను

- ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా
- లక్ష్మీదేవిగూడెం సర్పంచ్ ఎలికెట్టి భరత్

**క్రైమ్ మిర్రర్, వేములపల్లి ప్రతినిధి:** లక్ష్మీదేవిగూడెం గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తూ ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా అని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా అని సర్పంచ్ ఎలికెట్టి భరత్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై తనపై విశ్వాసం ఉంచి గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్న



లక్ష్మీదేవిగూడెం గ్రామ ప్రజలందరికీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు సర్పంచ్ ఎలికట్టి భరత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ల సహకారంతో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తానని తెలిపారు. నేను గ్రామపంచాయతీలో ప్రజలందరిని పార్టీ బేధం లేకుండా తన దగ్గరికి వచ్చిన ఏ సమస్య అయినా పార్టీలకతీతంగా పనిచేస్తానని తెలియజేశారు. తనకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు అంతేగాక లక్ష్మీదేవిగూడెం ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేయకుండా గ్రామ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా పాటుపడి గ్రామస్తుల రుణం తీర్చుకుంటానని తెలిపారు.

## స్పీకర్ తీర్పు రాజ్యాంగవిరుద్ధం : MLC, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్..

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ తీర్పు రాజ్యాంగవిరుద్ధమని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ గారు వారి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. తీర్పుపై పార్టీ నాయకత్వం న్యాయపోరాటం



కొనసాగిస్తుందని, అనర్హత పిటిషన్లను స్పీకర్ ఏటి ఆధారంగా డిస్మిస్ చేశారో తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ సంస్థలను కాంగ్రెస్ ఖూనీ చేస్తోందని, స్పీకర్ నిర్ణయం ఊహించిందేనని వారు మండిపడ్డారు.

## కొత్తగూడెం ఏరియా వెల్ బేబీ షో కార్యక్రమం

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 17:** సింగరేణి దినోత్సవ వేడుకలు-2025లో భాగంగా ఉద్యోగుల పిల్లలకు వెల్ బేబీ షో కార్యక్రమము (గురువారం ఉదయం. 09.00 లకు రుద్రంపూర్ డిస్పెంసరి నందు కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించుకోబడుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి మధురవాణి హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పత్రికా ప్రకటనలో భాగంగా తెలియజేశారు ఈ కార్యక్రమములో పాల్గొనుటకు ఆసక్తి గల పిల్లలు ఉన్న ఉద్యోగులు వారి వివరములు, పిల్లల జన్మదిన దృవీకరణ పత్రము, టీకా నమోదు సమాచారముతో 18 గురువారం ఉదయం. 09.00 లకు రుద్రంపూర్ డిస్పెంసరికి తీసుకొని రావాలని వెల్ బేబీ షో కార్యక్రమములో గెలుపొందిన వారికి ఈ క్రింద తెలిపిన కేటగిరీలలో బహుమతులు తేదీ. 23 డిసెంబర్ నాడు ప్రగతివనం, రుద్రంపూర్ నందు నిర్వహించుకొనే సింగరేణి దినోత్సవము వేడుకలలో బహుకరించడం జరుగుతుందని. 1. బేబీ కింగ్ 2. బేబీ క్వీన్ 3. ప్రిన్స్ %-% 1 ,4. ప్రిన్స్ %-% 2,5. ప్రిన్సెస్ %-% 1,6. ప్రిన్సెస్ %-% 2 గా బహుమతులు ఇవ్వడం అవుతుందని ఆసక్తి గల పిల్లలు ఉన్న ఉద్యోగులు ఈ కార్యక్రమాన్నికి హాజరవ్వాలని తెలియజేశారు. అలాగే వెల్ బేబీ షో కార్యక్రమములో పాల్గొనే పిల్లల వయస్సు 1 సం౹౹ల నుండి 5సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులని ఈ సందర్భంగా తెలియజేశారు.





## పోలింగ్ కేంద్రాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు: అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 18 న్యూస్:** మూడవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రారంభమైన నేపథ్యంలో, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, పోలీసులు అమలు చేస్తున్న నిఘా చర్యలు, ఓటర్ల రాకపోకల పరిస్థితిపై వివరంగా సమీక్ష నిర్వహించారు. అవసరమైన చోట అదనపు బందోబస్తు, మోహరింపు చేయాలనీ సూచించారు. ప్రజలు నిర్భయంగా, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అడ్మిన్ డీసీపీ గారి వెంట చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్ఐ పెద్దన్న, పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## డ్యూటీతో పాటు మానవత్వం, బాధ్యత చాటిన కమీషనరేట్ పోలీసులు

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 18 న్యూస్:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోలీసులు మానవత్వం చాటారు. పోలింగ్ కేంద్రాలకు వోటు వేయడానికి వచ్చిన వృద్ధులు నడవడానికి ఇబ్బంది పడుతున్న విషయం గమనించిన పోలీసులు వెంటనే సహాయం చేశారు. అందుగులపేట స్కూల్ లో ఏ ఎస్ ఐ మల్లేష్, తుర్కపల్లి గ్రామం లో %జీ%. విశ్వనాథ్, సిర్స లో స్పెషల్ పార్టీ కాన్స్టేబుల్ నీతిన్ వీల్‌చెయిర్, స్ట్రెచర్ లేదా భుజాన ఎక్కించి పోలింగ్ బూత్ వరకు తీసుకెళ్లి వృద్ధులు తమ ఓటు హక్కును వేయడానికి సహాయపడ్డారు. పోలీసుల మానవీయ చర్యను స్థానిక ప్రజలు అభినందించారు. పోలీసులు డ్యూటీతో పాటు మానవత్వాన్ని కూడా పాటించడం ఎంతో ప్రశంసనీయం అని అధికారులు తెలిపారు. ఎన్నికలు శాంతియుతంగా జరగాలన్న ఉద్దేశంతో ప్రతి పోలీస్ సిబ్బంది కృషి చేస్తున్నారు. సెల్యూట్ రామగుండం కమీషనరేట్ పోలీస్



# గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాల సందర్శించిన రామగుండం పోలీస్ కమిషనర్

**ఎన్నికల బందోబస్తు పర్యవేక్షణ... పోలింగ్ ప్రక్రియ క్షేత్రస్థాయిలో పరిశీలన..**

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 18 న్యూస్:** రామగుండం కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల మూడవ విడత పోలింగ్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఇందారం......, వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణ, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సదుపాయాలను పరిశీలించారు. ఓటింగ్ తరువాత, కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాల వెల్లడి తరువాత కూడా ఎలాంటి అవాంఛనియా సంఘటనలు, గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, శాంతియుతంగా సాగుతున్నదా అనే అంశంపై ప్రత్యక్షంగా ఆరా తీసిన కమిషనర్, పోలింగ్ అధికారులతో మాట్లాడి అవసరమైన సూచనలు అందించారు. పోలింగ్ కేంద్రాలను



సందర్శించిన సందర్భంలో ఓటర్లతో కూడా కమిషనర్ మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసు సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఎన్నికల శాంతి భద్రత కోసం పూర్తి స్థాయి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, ఓటర్లు భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. సీపీ గారి వెంట మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, మహిళ ఇన్స్పెక్టర్ కె. నరేష్ కుమార్, ఆర్ ఐ దామోదర్, సంపత్, సిబ్బంది ఉన్నారు

# రామగుండం పోలీస్ కమిషనరేట్ సందర్శించిన మల్టీజోన్- ఐజి

**పంచాయతీ ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై సమీక్ష.... పోలీస్ కమీషనర్ నూతన గృహ నిర్మాణ పనుల పరిశీలన**

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 18 న్యూస్:** ఈ రోజు మల్టీజోన్%-%1 ఇన్స్పెక్టర్ జనరల్ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి రామగుండం పోలీస్ కమిషనరేట్‌ను సందర్శించారు. పోలీస్ కమిషనర్ రేట్ చేరుకున్న ఐజి గారిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆర్మ్డ్ సాయిధ దళ సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించి , సీపీ కార్యాలయం లో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, సున్నిత/సాధారణ పోలింగ్ ప్రక్రియ, ఫలితాల వివరాలు, కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రత పరిరక్షణ, నేర నియంత్రణ కోసం చేపట్టుతున్న ముందస్తు చర్యలపై తదితర అంశాలపై సీపీ గారి తో చర్చించడం జరిగింది. శాంతి భద్రత పరిరక్షణలో ఎటువంటి రాజీపడకూడదు. నేరాల నివారణకు ఇంటెలిజెన్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి. అదేవిధంగా పోలీస్ అధికారులు,



సిబ్బంది క్రమశిక్షణ, ప్రజలతో సమన్వయం, గ్రామలను సందర్శించి, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ, నిఘా బలోపేతం చేయాలని ఐజి సూచించారు. తర్వాత కమిషనరేట్ పరిధిలో నిర్మాణం దశ లో ఉన్నారు పోలీస్ కమీషనర్ నివాస గృహ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై వివరాలు తెలుసుకొన్నారు. పనులు నాణ్యతతో, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు: పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

**పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళి, భద్రత ఏర్పాట్లు పరిశీలించిన పెద్దపల్లి డీసీపీ**

**పెద్దపల్లిజిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 18 న్యూస్ :**రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్, ఓదెల, సుల్తానాబాద్, పెద్దపల్లి, ఎలిగేడు మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి తెలిపారు. పోత్కపల్లి, మడక. ఓదెల, కొలనూరు లలో ఎన్నికలు జరుగుతున్న పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేల భద్రత పరమైన పలు సూచనలు చేశారు. మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు



శాంతియుత వాతావరణంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు, ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్మటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. డీసీపీ గారి వెంట గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పోత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేష్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా బొట్ల తిరుపతి జన్మదిన వేడుకలు

**నిజాంపేట్, క్రైమ్ మిర్రర్:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 276వ డివిజన్ ప్రగతి నగర్ నాయకుడు బొట్ల తిరుపతి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. డివిజన్ నాయకులు శాలువ తో సన్మానించి, కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శరత్ రెడ్డి, సందీప్, ధర్మోల్



శ్రీనివాస రావు, వేముల శ్రీనివాస్, విజయ భాస్కర్ రెడ్డి, మెరుగు రమేష్, తోట శ్రీకాంత్ పటేల్, శ్రీనివాసరావు, దార్మోల్ బాలకృష్ణ, నరేంద్ర బల్ల, రామకృష్ణ, వెంకటరెడ్డి, జైపాల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నంతకాలం విజయోత్సవ ర్యాలీలు నిషేధం: మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్

**ప్రశాంత వాతావరణంలో మూడో విడత పోలింగ్...పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన డీసీపీ**



పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 18 న్యూస్ రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జిల్లా జైపూర్, భీమారం, చెన్నూర్, కోటపల్లి, మందమర్రి మండలాల లోని పలు పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన మంచిర్యాల జోన్ డీసీపీ ఏ. భాస్కర్. మూడవ విడత ఎన్నికలు శాంతియుతంగా సాగేందుకు జిల్లాలో భద్రతా చర్యలను క్షుణ్ణంగా పర్యవేక్షిస్తూ మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ భీమారం, ఇందారం, జైపూర్, చెన్నూర్, కోటపల్లి లలోని పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు, కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాల వెల్లడి పై బందోబస్త్ పై అప్రమత్తంగా ఉండాలని ఏలాంటి ఎలాంటి ఆలోచనయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతరం పోలీస్ అధికారులతో పర్యవేక్షిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎటువంటి అంతరాయం లేకుండా శాంతిభద్రతలు కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమల్లోనే కొనసాగుతుందని, మూడు దశల పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఏ విధమైన విజయోత్సవాలు, ర్యాలీలు, బైక్ శోభాయాత్రలు, డీజే కార్యక్రమాలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా ఉండడానికి ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ నాయకులు సహకారం అందించాలని డీసీపీ కోరారు.

# మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేసన్ పరిధిలో కారు భీభత్సంతో ఇద్దరు మృతి




గండిపేట(క్రైం మిర్రర్): మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇన్నోవా కారు భీభత్సం సృష్టించింది. దుర్గానగర్ ప్రధాన రహదారిపై ఓవర్ స్పీడ్‌తో అదుపుతప్పి రోడ్డు పక్కన దుకాణాన్ని ఏర్పాటు చేసుకోని నిద్రిస్తున్న తండ్రి, కొడుకుల మీదకు దూసుకెళ్లింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సంతోష్‌నగర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ హుస్సేన్ మరో నలుగురితో కలిసి శంషాబాద్‌కు ఇన్నోవా కారు ఏపి09బిపి9444లో వెళ్లారు. తిరిగి బుధవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో సంతోష్‌నగర్‌కు బయలుదేరి వస్తున్నారు. ఉత్తర ప్రదేశ్ నుంచి వలస వచ్చిన ప్రభుమహరాజ్ కుటుంబ సభ్యులు దుర్గానగర్ ప్రాంతంలో దుప్పట్లు, రగ్గులు అమ్మే దుకాణాన్ని ఏర్పాటు చేసుకోని వ్యాపారం చేస్తున్నారు. ప్రతి రోజు మాదిరిగానే వారు ఏర్పాటు చేసిన దుకాణంలో నిద్రకు ఉపక్రమించారు. ఉదయం 5 గంటల ప్రాంతంలో దుర్గానగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసుకున్న దుకాణంలోకి కారు ఓవర్ స్పీడ్‌తో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న దుకాణంలోకి దూసుకువచ్చింది. ఈ సమయంలో నిద్రిస్తున్న ప్రభు మహరాజ్(60), దీపక్(25), సంతునాథ్(27)ల మీదకు కారు ఎక్కింది. ఈ ఘటనలో ప్రభు మహరాజ్, దీపక్ అక్కడికక్కడే మతి చెందారు. గాయాలకు గురైన సంతునాథ్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పంచనామా నిర్వహించిన పోలీసులు మతదేహాలను ఉస్మానియా మార్చరీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కొడాల బ్రదర్స్ కి యువత సన్మానం..

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):- ప్రజలు ఆపద సమయంలో ఉన్నప్పుడు కొడాల వెంకట్ రెడ్డి, అల్వాల్ రెడ్డి లు చేసిన సేవలు అంతాఇంతా కాదు. కరోనా కష్టకాలంలో కూడా ప్రజలకు నిత్యావసర వస్తువులను సరఫరా చేస్తూ, ఓదార్పును అందించిన విషయం అందరికి తెలిసినదే.. మొన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో, కొడాల వెంకట్ రెడ్డి సర్పంచ్ గా గెలుపొందారు. బ్రదర్స్ చేసిన సేవలను నెమరేసుకుంటూ, ప్రజలు కొడాలకు గెలుపును బహుమతిగా అందించారు. ఆయన గెలుపుకు శుభాకాంక్షలు తెలుపుతూ, యువత, ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో కొడాల బ్రదర్స్ కు అభినందనలు తెలిపారు. బుధవారం కొంతమంది యువకులు, వారికి పూల మాలలు వేసి, శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పునూతల వెంకటేష్, బోయపల్లి సాలర్జన్, బడేటి వీరేష్ తదితరులు ఉన్నారు..



# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



గండిపేట(క్రైం మిర్రర్): మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. వివరాల ప్రకారం దుర్గానగర్ ఎక్స్ రోడ్డుకు దగ్గరలో ఓయో లాడ్జ్ ఆపోజిట్‌లో ఓ వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు సమాచారం అందిందన్నారు. సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా 55%-%60 సంవత్సరాల వ్యక్తి పడి ఉన్నాడన్నారు. అప్పటికే మృతి చెంది ఉన్నాడన్నారు. స్థానికంగా ఆచూకీ కోసం పరిశీలించగా ఎలాంటి సమాచారం అందలేదన్నారు. పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఉస్మానియా మార్చరికి తరలించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలు ఎవరికైనా తెలిస్తే 9490617459, 8712567681లో సమాచారం అందించాలని కోరారు.

## శంషాబాద్ మండలం నర్కూడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్‌యాదవ్‌కు ఘన సత్కారం



గండిపేట(క్రైం మిర్రర్): ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తు గ్రామాలను అభివృద్ధి పరుస్తామని శంషాబాద్ మండలం నర్కూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గడ్డం శేఖర్‌యాదవ్ అన్నారు. సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా మాజీ జెడ్పిటీసీ రేఖాదేవి, మాజీ ఎంపీటీసీ ఈశ్వరయ్య, మాజీ కౌన్సిలర్ ఉషరాణిల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## నెక్నాంపూర్ పెద్ద చెరువులో డ్రోన్‌తో దోమల మందు పిచికారి



గండిపేట(క్రైం మిర్రర్): రోజు రోజుకు పెరుగుతున్న దోమల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్ అన్నారు. మణికొండలోని స్థానికులు చేపట్టిన దోమలపై యుద్ధం ప్రకటించడంతో సంబంధిత మున్సిపల్ అధికార యంత్రాంగం కదిలివచ్చి డ్రోన్ ద్వారా నెక్నాంపూర్ పెద్ద చెరువు పరిసర ప్రాంతాల్లో దోమల మందు పిచికారి చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యదర్శి గుట్టమీదది నరేందర్, యువజన విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్, స్పోర్ట్స్ విభాగపు అధ్యక్షుడు భానుచందర్, కందాద ప్రవీణ్, ఎర్రోళ్ల నరేష్, బండి శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్స్ షార్ట్‌పుట్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాన్ని సాధించిన రామ్‌మోహన్



గండిపేట(క్రైం మిర్రర్): మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షుడు రామ్‌మోహన్ గుంటూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ షార్ట్‌పుట్ ఛాంపియన్‌షిప్%-%2025 పోటీలలో పాల్గొని బంగారు పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా మణికొండ బాల్ బ్యాడ్మింటన్ ముఖ్య సలహాదారులు అందె లక్ష్మణ్‌రావు ఆయనను సన్మానించి అభినందించారు. ఈ పోటీలో గెలుపొందడంతో రాజస్థాన్ జైపూర్‌లో జరగబోయే 2026 నేషనల్స్‌కు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ నేషనల్స్‌లో కూడా పథకాలు సాధించి ఉత్తమ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హింధూ వ్యతిరేక కుట్రలకు పాల్పడుతుంది

- రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి
- డీలిమిటేషన్‌పై కాంగ్రెస్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తు సర్కిల్ కార్యాలయం ముందు ధర్నా
- రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో డివిజన్ల పునర్విభజన పేరుతో ప్రభుత్వం చేస్తున్న హింధూ వ్యతిరేక కుట్రలపై బీజేపీ సమర శంఖం ప్రారంభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నాలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే ఈ మహానగరాన్ని శివారు ప్రాంతాల్లో ఉన్న మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ ఈ మహానగరాన్ని 150 నుంచి 300 వార్డులుగా డీలిమిటేషన్ చేస్తూ ఇచ్చిన నోటిఫికేషన్‌ను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. మనం చూస్తే డెమోక్రటిక్‌గాని, జియోగ్రాఫికల్ గాని ఎటువంటి సిటిఫిక్ గానీ ఎటువంటి నిబంధన లేకుండా వార్డుల పునర్విభజన డీలిమిటేషన్ చేయడం జరుగుతుందన్నారు. మీరు చూస్తే రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని నార్సింగి మున్సిపాలిటీలో దాదాపు 40-50 వేల ఓట్లు ఉన్న చోట మూడు డివిజన్‌లుగా విభజించారన్నారు. జీహెచ్ఎంసీ ప్రాంతంలో సుమారుగా మూడు లక్షల ఓట్లు ఉన్న ప్రాంతంలో ఐదు డివిజన్‌లను ఏడు డివిజన్‌గా విభజించారన్నారు. అదే విధంగా శంషాబాద్‌లో ఉన్న ప్రాంతాన్ని కేవలం రెండు డివిజన్‌లుగా చేశారన్నారు. ఆ చుట్టూ పక్కల ఏదైతే జల్‌పల్లి మున్సిపాలిటీ ప్రాంతాన్ని కేవలం 50 వేల ఓట్లు ఉన్న మూడు డివిజన్‌లుగా డీలిమిటేషన్ చేశారన్నారు. కేవలం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మహానగరాన్ని ఎంఐఎం పార్టీ దారాదత్తం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ఏదైతే జీహెచ్ఎంసీ వార్డుల పునరిత్వాభజన చేయడం జరిగిందో ఎటువంటి సలహాలు, సూచనలు తీసుకోకుండా హైదరాబాద్‌ను దారుసలంలో ఎంఐఎం పార్టీకు దారాదత్తం చేయదానికి డీలిమిటేషన్ చేశారని పూర్తిగా అర్థం అవుతుందన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహానగరంలోని అన్ని మున్సిపాలిటీలలో



ఈ ధర్నా క్రాయక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం డీలిమిటేషన్ చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఖచ్చితంగా శాస్త్రీయ బద్ధంగా పునర్విభజన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విభజన ఎంఐఎం పార్టీని బలపరచడానికి మజ్లీస్ పార్టీకి బానిసగా వ్యవహరిస్తు కాంగ్రెస్ తప్పుడు నిర్ణయాన్ని తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హింధూ సమాజాన్ని అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నియోజకవర్గ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే కనీసం లక్ష ఓట్లున్న శంషాబాద్ ప్రాంతాన్ని కేవలం రెండు డివిజన్లుగా విభజించడం అదే విధంగా శివరాంపల్లి అనే ప్రాంతాన్ని సులేమాన్‌నగర్ డివిజన్‌లో కలపడం ఏంటని అది ఆ ప్రాంతానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్‌యాదవ్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, గోల్కొండ జిల్లా ఇన్‌చార్జ్ వై.శ్రీధర్, రంగారెడ్డి జిల్లా కోశాధికారి కొమరయ్య, అత్తాపూర్ కార్పొరేటర్ మోంద్ర సంగీతగౌరీశంకర్, అత్తాపూర్, రాజేంద్రనగర్ డివిజన్ల అధ్యక్షులు విజయ్, ఎస్ వెంకటేష్, సందీప్ ముదిరాజ్, పాండుయాదవ్, మాజీ అధ్యక్షులు అడికే జనార్ధన్, బబ్లూ, శ్రీకాంత్‌రెడ్డి, ఏన్ను శంకర్‌రెడ్డి, నిఖిల్, రామరావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదర్ షాకోట్ లో మల్లేష్ యాదవ్ 18 వ పడి పూజ ఘనంగా నిర్వహించారు



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని హైదర్ షాకోట్ డివిజన్ లో మల్లేష్ యాదవ్ తన 18వ పడి పూజ ను ఘనంగా నిర్వహించారు. కట్ల వీర వెంకటేశ్వరరావు గురుస్వామి, అంతారం సుధాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ కన్నుల పండుగగా జరిగిందని మల్లేష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ... తన 18వ పడిపూజ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి అన్నదానం చేశారని వెల్లడించారు. పడి పూజలో చుట్టుపక్కల ప్రాంతాల నుండి అయ్యప్ప స్వాములు భారీ సంఖ్యలో పాల్గొనడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూలపల్లి కృష్ణారెడ్డి, కే. శ్రీనివాస్ యాదవ్, సురేష్ చారి, గోనె నవీన్, గోపాల్ గురుస్వామి, దాసరి రమేష్ గురుస్వామి, శివ స్వామి, కుమ్మరి లక్ష్మణ్, వేణు, కుమార్ యాదవ్, పాశం కుమార్ యాదవ్, సంతోష్, రోహిత్ రాజ్, నరేంద్ర స్వామి, శ్రీకాంత్ స్వామి తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాలలకు తమవంతు సహాయ సహకారాలు అందించాలి

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు గోద పాండుయాదవ్

గండిపేట(క్రైం మిర్రర్): ప్రభుత్వ పాఠశాలలకు ప్రతి ఒక్కరు తమవంతు సహాయ సహకారాలు అందించాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు గోద పాండుయాదవ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు బుధవారం పాఠశాలకు ఆయన కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గురు బ్రహ్మ, గురు విష్ణు, గురు దేవో మహేశ్వర గురువులకు సేవ చేసుకోవడం సహాయం చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. తనకు ఈ అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పాఠశాలలో విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకునే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. పా%బల% శాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు రుణపడి ఉంటాను -సర్పంచ్ వీరమళ్ళ..



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** తనపై నమ్మకంతో గ్రామ ప్రజలు సర్పంచ్ గా ఆశీర్వదించినందుకు, మర్రిగూడ గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని, వీరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్ అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని, ప్రభుత్వం నుండి వచ్చే ఫలాలను ప్రజలకు అందేలా చూస్తానని ఈ సందర్భంగా అన్నారు. కనీస మౌలిక సదుపాయాలను, గ్రామ అభివృద్ధికై సరియగు కార్యచరణను రూపుదిద్దడంలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రథమ పౌరుడిగా నిలబెట్టిన ప్రజలకు, వెన్నంటే నడిచిన కార్యకర్తలకు, అభిమానులకు, స్నేహితులకు, బంధు మిత్రులకు పేరుపేరున సర్పంచ్ శిరీష లోకేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు..

# రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ ముత్తుయాదవ్‌కు సన్మానం

**గండిపేట(క్రైం మిర్రర్):** శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ముత్తుయాదవ్ అన్నారు. నూతనంగా ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయనను బుధవారం బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారగూడెం మల్లారెడ్డి, మల్లేష్ యాదవ్, మోంద్ర కొమురయ్య, సాబాద విజయ్‌కుమార్ తదితరులున్నారు.

